## విష్ణువర్ధన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**మద్దిరాల, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి గారి తండ్రి కుందూరి అమృతా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో తుంగతుర్తి శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ దశదినకర్మాకార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు పరామర్శించిన వారిలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి నాయకులు మల్లు కపోతం రెడ్డి కన్నా వీరన్న కోడి శ్రీను మల్లయ్య ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## అన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం అన్‌లైన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ సుపరిపాలన అందిస్తున్న ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు కోసం సంబంధిత కార్యదర్శులు తమ గ్రామ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య పనులకు సంబంధించిన అంశాలను అన్‌లైన్‌లో అనుసంధానం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరారెడ్డి, ఎపిఓ పయిడిమర్రి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నిక అభ్యర్థిని ప్రకటించిన టీఆర్ఎస్

**కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి బి ఫారం అందజేసిన కెసిఆర్**

**మునుగోడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికకు అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మునుగోడు అభ్యర్థిగా ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. మునుగోడు టికెట్ కోసం పార్టీలోని సీనియర్ నేతలు ప్రయత్నాలు చేసినప్పటికీ సుదీర్ఘ చర్చల అనంతరం పార్టీ అధిష్టానం కూసుకుంట్ల వైపు మొగ్గు చూపింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడు ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టిఆర్ఎస్ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు సిద్ధమైంది. సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా ప్రచారం జరుగుతున్న మునుగోడులో సత్తా చాటడం ద్వారా బలప్రదర్శన చేయాలని గులాబి పార్టీ భావిస్తోంది. సిఎం కెసిఆర్ ఇమేజ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలనే ప్రధానంగా నమ్ముకుని బరిలోకి దిగనుంది. ఇప్పటికే టిఆర్ఎస్ దాదాపు అన్ని గ్రామాల్లో ఒక విడత ప్రచారాన్ని పూర్తి చేసింది. ఆత్మీయ సమ్మేళనాలు, దళిత వాడల్లో సహపంక్తి భోజనాలు వంటి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లింది. స్థానికంగా ఇప్పటి వరకు మంత్రి జగదీష్‌రెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. అయితే దుబ్బాక, హుజూరాబాద్‌లో ఎదురుదెబ్బలను విశ్లేషించుకున్న గులాబి పార్టీ ప్రత్యర్థులకు ఏ చిన్న అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడుతోంది. మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు రంగంలోకి దిగనున్నారు. కెటిఆర్‌కు గట్టుప్పల్, హరీష్‌రావుకు మర్రిగూడ మండలాల భాధ్యతలను కేటాయించారు. భాజపా తరపున ఈటెల రాజేందర్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నందున పోలింగ్ పూర్తయ్యే వరకు హరీష్‌రావు కీలకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. కెటిఆర్, హరీష్‌రావు సహా 86 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇవాళో, రేపో నియోజకవర్గంలో దిగనున్నారు. సుమారు 2 వేల ఓటర్లకు ఒక కీలక నేతకు భాధ్యత అప్పగించారు. టిఆర్ఎస్ పేరు మార్పు, బిఆర్ఎస్ ప్రకటన అంశంపై ఇప్పటి వరకు నిమగ్నమైన కెసిఆర్ ఇక పోలింగ్ ముగిసే వరకు మునుగోడుపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. గతంలో మునుగోడులో సభ నిర్వహించిన కెసిఆర్ ప్రచార గడువు ముగిసే ఒకటి, రెండు రోజుల ముందు చండూరులో భారీ సభ పెట్టేందుకు వ్యూహాలు సిద్ధం చేశారు. టిఆర్ఎస్‌తో పాటు ప్రత్యర్థుల బలాబలాలపై ఎప్పటికప్పుడు సర్వేలు చేయిస్తూ నివేదిక తెప్పించుకుని విశ్లేషిస్తున్నారు. ఇప్పటి వరకు అన్ని సర్వేలు తెరాసకే అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రత్యర్థులను తక్కువ అంచనా వేయకుండా చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. వామపక్షాల పొత్తు మునుగోడులో ఖచ్చితంగా లాభం చేకూరుస్తుందనే ఆశతో గులాబి పార్టీ ఉంది. సిపిఐ, సిపిఎం ఓట్లన్నీ టిఆర్ఎస్‌కే బదిలీ అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టిఆర్ఎస్, వామపక్షాల నేతలతో గ్రామస్థాయి నుండి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. వామపక్ష పార్టీల ముఖ్య నేతలందరూ ప్రచారంలోకి దిగేలా వ్యూహరచన చేస్తున్నారు. రైతుబంధు, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో పాటు గట్టుప్పల్ మండలం ఏర్పాటు, గిరిజనుల రిజర్వేషన్ పెంపు , పోడు భూముల సమస్య పరిష్కారానికి కమిటీలు, కొత్త ఫించన్లు వంటివి ఖచ్చితంగా లాభిస్తాయని పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. మరో వైపు మునుగోడులో ఆయారాం గయారాంల జోరు కనిపిస్తున్నందున పార్టీ క్యాడర్ బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడుతూ ఇతర నాయకులు, కార్యకర్తలకు గాలం వేస్తున్నారు.

## కోమటిరెడ్డి గెలుపు కోసం పాటుపడాలి : మాజీ ఎమ్మెల్యే రేవూరి



**చౌటుప్పల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి బలపర్చిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మోజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు బూతుల సమావేశం చీకోటి విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రామనగోని శ ంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, కర్నాటి ధనుంజయ్య, పవన్‌కుమార్, కొప్పుల నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి, లచ్చిరెడిబ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బడుగు మాణిక్య, శ్రీనివాస్‌రెడ్డి, సురేఖ, రమేష్, శ్రీశైలం, మారగోని గణేష్, రామాచారి, లింగాల వెంకటేశం తదితరులున్నారు.

## మునుగోడు ఆత్మగౌరవాన్ని రూ.22 వేల కోట్లకు తాకట్టుపెట్టిన కోమటిరెడ్డి



**చౌటుప్పల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

యావత్ ప్రపంచాన్ని తెలంగాణ వైపు మల్లించిన గొప్ప దార్శనికుడు సిఎం కేసిఆర్ అని, తెలంగాణలో టిఆర్ఎస్‌ను కట్టడి చేయడం కోసం బిజెపి పండిన కుట్రలో భాగంగానే నేడు మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి మల్లారెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆరెగూడెం, కాట్రేవు, గుండ్లబావి, రెడ్డిబావి, సైదాబాద గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లోని రైతులను, మహిళలను కలిసి తెలంగాణలో సిఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫ్లోరోసిస్ సమస్యతో అల్లాడడేదని, ఉద్యమ నాయకుడు కేసిఆర్ సిఎం అయిన తర్వాత మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన నీరు అందించి ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టాడన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజగోపాల్‌రెడ్డి మూడున్నరేళ్లుగా ఎమ్మెల్యేగా, గతంలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు ఏమి చేయలేదన్నారు. గత ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన పదవిని రూ.22 వేల కోట్లకు బిజెపికిఆ అమ్మకం పెట్టి నేడు ప్రజలపై మరింత భారం మోపాడన్నారు. రానున్న ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఆదరించి మునుగోడును మరింత అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఫిర్జాదిగూడ మున్సిపల్ చైర్మన్ జక్క వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్‌రెడ్డి, ఘట్‌కేసార్ మాజీ జడ్పీటిసి మంద సంజీవరెడ్డి, సర్పంచు బచ్చు రామకృష్ణ, జాల మల్లేశం, మునగాల దామోదర్‌రెడ్డి, ఎన్నపల్లి ముత్తిరెడ్డి, నందగిరి శ్యామ్, మల్లేవం, కొలను ఆగిరెడ్డి, మల్లారెడ్డి, శాగ వెంకట్‌రెడ్డి, శాగ మల్లారెడ్డి, రమేష్, రంగారెడ్డి, రాజు, భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## టిఆర్ఎస్ గెలుపు కోసం ఉమ్మడిగా పాటుపడాలి : కంచర్ల

**చౌటుప్పల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన మిత్ర పక్షాలు బలపర్చిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని రాష్ట్ర అయిల్‌ఫెడ్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్ మిత్ర పక్షాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణం, మండలం, నారాయణపురం మండలానికి చెందిన మిత్ర పక్షాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన అంశాలను ప్రస్తావించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు కత్తుల లక్ష్మయ్య, బచ్చనగోని గాలయ్య, తుమ్మల వీరారెడ్డి, గంగదేవి సైదులు, ముప్పిడి శ్రీనివాస్, ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కృష్ణ, బాలరాజు తదితరులున్నారు.

## దళితబాంధవుడు సీఎం కేసీఆర్

**– జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు**



**హాలియా, అక్టోబరు 07, ప్రభాతవార్త:** దళితబాంధవుడు సీఎం కేసీఆర్ అని జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. శుక్రవారం హాలియాలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితబంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులు నింపాడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 స ంవత్సరాలు ఏ ముఖ్యమంత్రి కూడా దళితుల గురించి ఇంతగా అలోచించిన దాఖలాలు లేవన్నారు. దళితులను ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం వాడుకున్నారే తప్ప దళితుల అభ్యున్నతి కోసం పాటుపడింది లేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్ పార్టీదేనని, దేశంలో దళితులంతా బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఊర్లగొండ వెంకటయ్య, పోతుగంటి తిరుమల్, సురబి రాంబాబు, అధికార ప్రతినిధి బుర్రి మొగులయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రావులపాటి లింగయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## మునుగోడు ప్రచారంలో పాలకుర్తి నాయకులు

**మునుగోడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నోటిఫికేషన్ విడుదల కావడంతో టిఆర్ఎస్ నాయకులు క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా ఇంటింటికి ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో పలు మండలాల్లో పాలకుర్తి నాయకులు గడప గడపకు వెళ్లి టిఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్‌కు తెలియజేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నల్ల నాగిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకులు జరుపుల బాలు నాయక్, మండల కోఆప్షన్ ఎండి సర్వర్‌ఖాన్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు నోముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 మంది వితంతువులకు చీరెల పంపిణీ

**శాలిగౌరారం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

పేద వారిని గుర్తించి విద్యా, వైద్యపరంగా సేవలు అందించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎస్ఐ ఉప్పల సతీష్ అన్నారు. మండల పరిధిలోని తక్కళ్లపహాడ్ గ్రామంలో శుక్రవారం 50 మంది వితంతు మహిళలకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి వీపూరి పరంకుశం కుమార్తె దివంగత విద్యాభారతి జ్ఞాపకార్థం ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరంకుశం గత 20 సంవత్సరాల నుండి వైద్యపరంగా సేవలు అందిస్తూ ఎంతో మంది పేదలకు ఆపన్నహస్తంలా ఆదుకుంటున్నాడన్నారు. పరంకుశం లాగానే ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్య, తిరుపతి, కట్టంగూరి సురేందర్‌రెడ్డి, యడవెల్లి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, క్లబ్ సభ్యులు దామెర్ల శ్రీనివాస్, మురారిశెట్టి కరుణాకర్, వడ్లకొండ భిక్షం, డీలర్ల సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, గ్రామస్తులు మంగమ్మ, శంకర్, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయండి..సురక్షితంగా గమ్యం చేరండి: డిఎం పాల్

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



అర్టీసి బస్సుల్లో ప్రయాణం సురక్షితమని మిర్యాలగూడ డిపో మేనేజర్ బి.పాల్ అన్నారు. ప్రజల వద్దకు అర్టీసి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ ప్రజలకు అర్టీసి సేవల గురించి అవగాహన కల్పించారు. పరిమితికి మించి అటోలు ప్రైవేట్ వాహనాల్లో ఎక్కి ప్రమాదాలకు గురికాకుండా, క్షేమంగా బస్‌లో ప్రయాణించాలని కోరారు. వృదుద్ధలు, వికలాంగులు, విద్యార్థులకు రాయితీ పాస్‌లు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ అవసరాల కోసం పట్టణానికి వచ్చే ప్రయాణికులు బస్సులు అదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజేత కళాశాలలో జాబ్‌మేళా

**–నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ ధనుంజయ**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ,పిజి కళాశాలలో ఈనెల 11న అపోలో ఫార్మసి, అపోలో హాస్పటల్స్ అధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిఫార్మస్, బిఫార్మస్, ఎం.ఫార్మస్ పూర్తి చేసిన వారితో పాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన వారికి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే జామ్‌మేళాను మిర్యాలగూడ పరిసర ప్రాంత నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మునుగోడులో కూసుకుంట్లదే విజయం

**చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని పార్టీ అధినేత సిఎం కెసిఆర్ అభ్యర్థిగా ప్రకటించారని, గెలుపు తథ్యమని టిఆర్ఎస్ సీనియర్ నేత కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ అన్నారు. ఉద్యమకారుడిగా పార్టీ ఆవిర్భావ కాలం నుండి కొనసాగుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డినే ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, జిల్లా పార్టీ నాయకత్వం, నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, సర్వే రిపోర్టులను పరిశీలించిన మీదట సీఎం కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ నాయకత్వంలో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. దేశవ్యాప్తంగా త్వరలో బిజెపికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెంది గట్టి పోటీ ఇచ్చి విజయం సాధిస్తుందని సంజయ్‌దాస్ గౌడ్ జోస్యం చెప్పారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు

**భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త :** హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని టిఆర్ఎస్ నాయకులు కలిసి దసరా శుబాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఆద్వర్యంలో వైస్ ఎంపిపి ఏనుగు సంజీవరెడ్డి, మాజి ఎంపిపి కేశవపట్నం రమేష్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, నరాల వెంకటస్వామి, మల్లేశ్, కస్తూరి శ్రీశైలం, ఉడుత అంజనేయులు యాదవ్, సత్యనారాయణ గౌడ్, రాసాల కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా పోలీస్ పెట్రోల్ బంక్ ప్రారంభం

**కోదాడ రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



పోలీస్ సంక్షేమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను శుక్రవారం రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి అంతర్జాలం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో సంక్షేమం కోసం భద్రత, ఆరోగ్య స్కీమ్ ద్వారా సిబ్బంది అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఈ భద్రత, ఆరోగ్య భద్రత ద్వారా ఆరోగ్య పరమైన వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణం, వ్యక్తిగత లోన్స్, పిల్లల చదువులు, వివాహ అవసరాలకు కూడా సిబ్బందికి మార్కెట్ కంటే తక్కువ వడ్డీలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. పోలీస్ కార్పస్‌ను మరింతగా బలోపేతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, ఈ ఇంధన కేంద్రాలు, పెళ్లి మండపాలు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో వెంటనే అనుమతి వచ్చేలా, ట్యాక్స్ రిలాక్సేషన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రజల మద్దతుతో ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రౌండ్ ది క్లాక్ పోలీస్ విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్నేహపూర్వక పోలీసింగ్‌లో భాగంగా నాణ్యమైన పెట్రోల్ వినియోగదారులకు అందించి సేవలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో పోలీస్ సంక్షేమం కోసం పలు జిల్లాలు, పోలీస్ విభాగాల్లో పోలీస్ పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిజిపి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతమైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందిస్తున్నామన్నారు. శాంతి భద్రతలు, సాంకేతికత సద్వినియోగం లాంటి అనేక అంశాల్లో దేశంలోనే తెలంగాణ పోలీస్ మొదటి స్థానంలో ఉందన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా డిజిపి అనేక జిల్లాల్లో పోలీస్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నారని, ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లాకు అవకాశం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, ఆర్డీవో కిషోర్, హెచ్‌పి సంస్థ అధికారులు సిద్దార్థ, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ మేనేజర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు శివశంకర్, ఆంజనేయులు, పిఎన్‌డి ప్రసాద్, ఆర్ఐలు, ఎంటివో శ్రీనివాస్, శ్రీనివాసరావు, గోవిందరావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్, ఎస్ఐలు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు సంఘీభావం తెలిపిన మండల నాయకులు



**అనంతగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రం నుండి కోదాడ గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల యువ నాయకుడు డేగ కొండయ్య మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం, విభజన రాజకీయాలు, ద్రవ్యోల్బణ, నిరుద్యోగ సమస్యలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయాలన్న లక్ష్యంతోనే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను రాహుల్ గాంధీ ఎండగడుతున్నారని, ఒక అడుగు నీది, ఒక అడుగు నాది యాత్రలో చేరి మనమందరం భారత్‌ను ఏకం చేద్దాం నినాదంతో ఈ పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి చేయుతనిచ్చిన బుచ్చిరెడ్డి




**భువనగిరి టౌన్, అక్టోబర్ 07 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ భువనగిరి సెంటర్ ఆద్వర్యంలో మెంబర్‌షిప్ చైర్మన్ తెలంగాణ రిజియన్ డాక్టర్ ఎంపాల బుచ్చిరెడ్డి దాతృత్వంతో పట్టణంలోని హనువాడకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న టేకుల సుబాష్‌రెడ్డికి పై చదువుల నిమిత్తం రూ.20 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి పక్కీరు కొండల్‌రెడ్డి, కోశాధికారి అనీఫ్ మేమన్, డైరెక్టర్ గుంగుల మల్లేశం, టేకుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవం



భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : పట్టణంలోని వివిద దుర్గామాత విగ్రహాలను నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ శోభయాత్రగా బయలుదేరి భువనగిరి పురవీధుల గుండా భువనగిరి పెద్దచెరువులో నిమజ్జనం నిర్వహించారు. హౌజింగ్‌బోర్డు వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, కమిటి సభ్యులు వంశి, చందు, తిలక్, భరత్, శ్రీకాంత్, డాక్టర్ శివ, నితిన్, క్రాంతి, నరేష్, శ్రీనివాస్, ధర్మేందర్, కిషన్, బాస్కర్, మహేందర్, శివ, సాయి, వర్మ, శశాంక్, బాను, వినోద్, శరత్, శివ, బార్గవ్, బిట్టు, సాయి, నాని, కరుణ్, వరుణ్, అఖిల్, ప్రవీణ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం



భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : భువనగిరి మండలం చందుపట్ల పిఏసిఎస్ పరిధిలోని బండసోమారం గ్రామ రైతు కొల్తూరి కమలమ్మ మృతిచెందగా సంఘ డివిడెండ్ ఫండ్ నుండి మృతురాలి కుటుంబానికి రూ.30 వేలు ఆర్ధిక సహాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మినర్సింహరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బూర్లు సౌజన్య, నల్ల లక్ష్మి, సీఈఓ దంతూరి నర్సింహ, సయ్యద్ అనీఫ్, నాయకులు నానెం కృష్ణగౌడ్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు చేయుత



భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : ఇటీవల బస్వాపురం గ్రామంలో చీరల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి హాజరైనప్పుడు గ్రామ రైతు ఉడుత అంజయ్య తన వ్యవసాయ బావి డబ్బులు పడలేదని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి గోడు విన్నవించుకున్నారు. దీంతో చలించిన ఎమ్మెల్యే గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలుచుకుని రూ.లక్ష స్వంత నిధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, సర్పంచ్ కస్తూరి మంజూల శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, వైస్ ఎంపిపి సంజీవరెడ్డి, మాజి ఎంపిపి కేశవపట్నం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రాంచంద్రయ్య, ఎనబోయిన సత్యనారాయణ, మచ్చ వెంకటేష్, ఉడుత అంజనేయులు, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు గూడూరు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల బహిరంగ సభను జయప్రదం చేయండి




భువనగిరి టౌన్, అక్టోబర్ 07 ప్రభాతవార్త : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈ నెల 19,20,21 తేదిల్లో యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా అక్టోబర్ 19న యాదగిరిగుట్టలో వేలాది గీతాకార్మికులతో బహిరంగ సభ నిర్వహించి లక్ష్మినర్సింహ సన్నిదిలో సింహగర్జన చేస్తామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ అన్నారు. భువనగిరిలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గీతా కార్మికులందరికి రూ.10 లక్షలు గీతన్న పేరుతో ఇవ్వాలని, గీతా కార్మికులందరికీ మోటర్ సైకిళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆదారపడి ఉన్నాయని వీరికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. 5 వేల కోట్లతో బడ్జెట్ కేటాయించి ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాల్‌రాజు గౌడ్, సంఘ గౌరవ సలహాదారులు చిలివేరు సమ్మయ్య, జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఎరుకల బిక్షపతి, పబ్బతి మల్లేశం, నమిలె మహేందర్, బావండ్లపల్లి బాలరాజు, కొరుకొప్పుల కృష్ణయ్య, కొక్కొండ లింగయ్య, గుండ్లపల్లి వెంకటేశ్, దూపతి వేంకటేశ్, గాజుల అంజనేయులు, బత్తిని బిక్షం, పాండోల్ల లక్ష్మణ్, బత్తిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత



వలిగొండ, అక్టోబర్ 07 ప్రభాతవార్త : మండలంలోని సంగెం గ్రామానికి చెందని చెక్క వినోద ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండ మంజూరైన రూ.13 వేల చెక్కును శుక్రవారం సర్పంచ్ కీసరి రామిరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉందాడి వెంకటేశంలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ కాసుల వెంకన్న, జక్కల వెంకటేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నేతల పరామర్శ



ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 07 ప్రభాతవార్త : మండలంలోని పారుపల్లి, పల్లెపహడ్ గ్రామాల్లో వివిద కారణాలతో మృతిచెందిన అతికం శ్రీనివాస్ గౌడ్ కుటుంబాని ్న గాయపడిన దొంతరబోయిన వెంకటేష్ కుటుంబ సభ్యులను బీజెపి రాష్ట్ర నాయకులు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల అయిలయ్యలు వేరు వేరుగా శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్ రూ.5000 ఆర్ధిక సహాయాన్ని గీతా కార్మికుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు, గీతాకార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి



మోటకొండూర్, అక్టోబర్ 07 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఒక నెలరోజుల సమయంలో సబ్ పోస్ట్ ఆఫీసు ఏర్పాటు చేయాలని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 2011 జనాబా లెక్కల ప్రకారం 7500 జనాబా కలిగి ఉన్నారు. ప్రస్తుతం 10,500 ఉన్నారు. ఆసరా పెన్షన్‌లు వెయ్యి మంది, ఉపాధి కూలీలు 3 వేల మంది ఉండగా ఆసరా పెన్షన్‌లకు, ఉపాధి కూలీలకు గ్రామంలో ఉత్తరాల బట్వాడ నిర్ణీత సమయంలో ఇవ్వలేకపోతునా ్నరని జిల్లా పోస్టఆఫీస్ సిబ్బందికి వివరించారు. మండల కేంద్రంలో వెంటనే సబ్ పోస్టఆఫీస్‌ను పునరుద్దారని, పోస్టాఫిస్ సూపరిండెంట్ నల్లగొండ గారికి వినతిపత్రం అందజేశారు. పోస్ట్ ఆఫీసు భవన సదుపాయం గ్రామ పంచాయతీ తరపును ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోస్టఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ భూమయ్య, సిబ్బంది లక్ష్మినర్సయ్య, శ్రీకాంత్, దాదాసాహెబ్, యాదయ్య, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, గ్రామ పంచాతీయ పాలవర్గం, గ్రామ పెద్దలు అయిలయ్య, సత్యనారాయణ, తిరుమల్‌రెడ్డి, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం



గుండాల, అక్టోబర్ 07 ప్రభాతవార్త : ఇటీవల మండలంలోని వంగాల గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయిన చిప్పలపల్లి రాజు కుటుంబానికి స్థానిక ఎంపిటిసి కొర్న నరేష్ రూ.5000 ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఆపద కాలంలో ఆపన్నహస్తం అందించడానికి స్థానిక ఎంపిటిసి ముందుకు రావడం హర్షనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్పలపల్లి సోమన్న, నాయకులు పొన్నగాని యాదగిరి, సోమన్న, సోమనర్సయ్య, వేఖర్, శోభన్, సాగర్, నరేష్, నాగన్న, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆటో డ్రైవర్‌కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధి ఆస్పత్రికి తరలించగా శుక్రవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా పెద్దఉంగరం మండలం, చిన్న ఉంగరం గ్రామానికి చెందిన గాదిగంటి శ్రీనివాస్(55) ఆటో డ్రైవర్ వృత్తి నిర్వహిస్తూ రామాంతపూర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ సందర్భంగా పండుగకు స్వంత గ్రామానికి వచ్చి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమద్యంలో రాయగిరి సర్వీస్ రోడ్డు రియలన్స్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా ఆటో పూర్తిగా ద్వంసమై డ్రైవర్ శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కాగా ఏరియా ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్సనిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మృతుని బందువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై హెచ్.రాఘవేందర్ తెలిపారు.

## మిలాద్ ఉన్ నబీ కార్యక్రమాలకు బారీ ఏర్పాట్లు



భువనగిరి టౌన్, అక్టోబర్ 07 ప్రభాతవార్త : మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పట్టణంలోని జలీల్‌పురాలో బారీ ఏర్పాట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాల్గొననున్నట్లు మజీద్ కమిటి అధ్యక్షులు షేక్ మీరా చౌదరి తెలిపారు. అక్టోబర్ 10న ఉదయం జలీల్‌పుర మజీద్ నుండి మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మజీద్ పరిసర ప్రాంతాలను అలంకరించారు.

## దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కాలపరిమితి పెంచాలి



భువనగిరి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కాలపరిమితిని 3 నెలలు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ధరణికోట నర్సింహ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అదికారి మందడి ఉపెందర్‌రెడ్డికి వికలాంగుల ఐక్య కార్యాచరణ కమిటి ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం అమలులో ఉన్న మూడు నెలల స్లాట్ బుకింగ్ కాలపరిమితిని ప్రస్తుతం ఒక నెలకు కుదించి స్లాట్ బుకింగ్ చేయడం సమంజసం కాదన్నారు. నెల కాలపరిమితి కారణంగా స్లాట్ బుకింగ్ దొరకక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే ప్రతీ నెల శారీరక వైకల్యం గలవారికి నాలుగు క్యాంపులు, బదీరధులకు రెండు క్యాంపులు, మానసిక వికలాంగులకు రెండు క్యాంపులు, అందత్వం కలవారికి రెండు క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిల్లపురం అయిలయ్య, బారత వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుజ్జ అశోక్, హెల్పింగ్ నెట్వర్క్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సింగారం రమేష్, వికలాంగుల వేధిక జిల్లా అధ్యక్షులు మచ్చ ఉపెందర్, వివకలాంగుల ఐక్య కార్యాచరణ కమిటి సభ్యురాలు పాక నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 07 ప్రభాతవార్త : ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని రాంనగర్, పద్మానగర్, మహమ్మాయమ్మ కాలనీ, రేవనపల్లి, జూలూరు, భీమనపల్లి గ్రామాల్లో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా మండపాలను దర్శించుకుని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆద్యాత్మిక బావాలను పెంపొందించుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. దుర్గామాత ప్రజలను ఆశీర్వాదాలు ఇవ్వాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపిపి మాదుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిపి కోట పుష్పలత మల్లారెడ్డి, కౌన్సిలర్ గుండు మదు, పెద్దల చక్రపాణి, దుర్గ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 07 ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 10వ తరగతి పూర్వ విద్యార్థుల బృందం శుక్రవారం తన తోటి మిత్రుడు ఇటీవల మృతిచెందడంతో గోపగోని హరిశంకర్ కుటుంబానికి ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి పాండు, ఐలయ్య, యాట సత్యం, కేసారం దామోదర్‌రెడ్డి, చీరాల వెంకటేశం, దేర్నాల గణేష్, కడవేరు రమేష్, సైదులు, నర్సింహ, పాండు, లక్ష్మినారాయణ, హుస్సేన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మండలి చైర్మన్ గుత్తా

చిట్యాల రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసి పామనగుళ్ల అచ్చాలు గౌడ్ సతీమణి సిపిఎం మండల కార్యవర్గ సభ్యురాలు, మహిళా సంఘం మండలాధ్యక్షురాలు పామనగుళ్ల జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవాకం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గ్రామంలోని అచ్చాలు నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అచ్చాలును పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కంపే మల్లయ్య కుమారుడు యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి జనగాం నర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకన్న, కొమ్మగోని భిక్షం, మామిడాల పాండు, కట్ట యాదగిరి, నల్లవెల్లి రమేష్, బత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరికి నష్టపరిహారం చెల్లించాలి

తిరుమలగిరి అక్టోబర్ 07 ప్రభాతవార్త తిరుమలగిరి మండలంలోని మామిడాల స్టేజి ప్రధాన రహదారిపై గురువారం రాత్రి బస్ యాక్సిడెంట్‌లో చనిపోయిన గొర్రెల కాపరికి రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మామిడాల గ్రామానికి వెళ్లి నాని వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి బస్సు ఢీ కొని 30 గొర్రెలు కోల్పోయిన గొర్రెల కాపరి కుటుంబం వీధిన పడిందని చెప్పారు. బస్సు డ్రైవర్ అధిక స్పీడ్‌తో వెళ్లడంతో రోడ్డు అవతలకు వెళుతున్నగొర్రెల మందకు ఢీ కొనడంతో అధిక మొత్తంలో గొర్రెలు చనిపోయారని అన్నారు. గొర్రెలకాపరులకు దొంగల దా డి, యాక్సిడెంట్‌లతో గొర్రెలు చనిపోతూ తీవ్ర నష్టానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కడా రి లింగయ్య, బొల్లి వెంకన్న, కూర లింగయ్య, యాకయ ్య, భిక్షం, వెంకన్న, వినయ్ తదితరులున్నారు.

## రాహుల్‌గాంధీ పాదయాత్రకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ మద్దతు



తిరుమలగిరి అక్టోబర్ 07 ప్రభాతవార్త భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర కాశ్మీర్ నుండి కనా ్యకుమారి వర కు కొనసాగుతున్న రాహుల్ గాంధీ యాత్ర ఈనెల 24వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది, అట్టి పాదయాత్రకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతం చేయడానికి తుంగతుర్తి నియోజకవర్గ తిరుమ లగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ ఆదేశాల మేరకు గుండెపురి ఎంపిటిసి జమీలాల్ ఆధ్వర్యంలో పాదయాత్రకు సంబంధించిన టీ షర్టలను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిటిసి జమీలా ల్ మాట్లాడుతూ తిరుమలగిరి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ ్యలో పాల్గొని విజయవంతం చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు బర్ల సోమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యద ర్శి గూడ నాగరాజు, దారావత్ టీక్యా, రాకేష్, మహేష్, భిక్షం, చంద్రయ్య, బాలకృష్ణ, లక్ష ్మయ్య తదితరులు పా ల్గొనారు.

## బీమా చెక్కు పంపిణీ



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 07 ప్రభాతవార్త నేరేడుచర్ల బిల్డింగ్ పెయింటర్ ్స యూనియన్ వర్కర్ సలీం ఇటీవల మరణించడంతో మంజూరైన రూ.1 లక్ష 30వేల ఇన్సూరెన్స్ చెక్కును అతని భార్య జానీబేగంకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్‌నూకల సుగుణమ్మలు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ అధ్యక్షుడు సయ్యద్‌ముస్తఫా, సయ్యద్ హుస్సేన్, ఇంజమూరి జానయ్య, ఇంజమూరి మల్లయ్య, ఎడవెల్లి సందీప్, పున్నయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన చైర్మన్, కమీషనర్లకు సన్మానం



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 07 ప్రభాతవార్త ఉత్తమ మున్సిపాల్టీగా నేరేడుచర్ల మున్సిపాల్టీ ఎంపిక కావడంతో ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న చందమళ్ల జయబాబు, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సామాజిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెంచికల్‌దిన్న మాజీ సర ్పంచ్ సుంకరి క్రాంతికుమార్ మాట్లాడుతూ దేశస్థాయిలో నేరేడుచర్ల మున్సిపాల్టీ గుర్తింపు పొంది అవార్డు పొందడం అ భినందనీయమని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించారని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కొప్పు రామకృష్ణగౌడ్, యారవ సురేష్, కుంకు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు అభివృద్ధే ప్రధాన ఆశయం

మేళ్ళచెరువు అక్టోబర్ 07 ప్రభాతవార్త స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో శుక్రవారం జరిగిన గ్రామసభలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ మండలకేంద్రమైన మేళ్లచెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధికి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు అన్ని విదాలసహకరించాలన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై, వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ గ్రామ సభలో కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి, పశువైద్యాధికారి డా.ఉషారాణి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చట్ట సవరణల పేరుతో కార్మిక హక్కుల ఉల్లంఘన




హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 07 ప్రభాతవార్త పట్టణకేంద్రంలోని సిపిఎం భవనంలోని సిఐటియు 10వ మహాసభ శు క్రవారం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరిరావు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో కార్మికవర్గ పోరాటాలకు ప్రాతినిద్యం వహిస్తూ నిత్యం కార్మికుల పక్షాన పోరాడేది సిఐటియు అన్నారు. 44 కార్మిక చట్టాలను నేటి బిజెపి ఎన్‌డిఏ ప్రభుత్వం తుంగలో తొక్కి ఆ చట్టాలను 4 కోడ్స్‌గా విభజించి వారికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికవర్గం తీవ్రమైన ఆటుపోట్లను ఎదుర్కొంటుందన్నారు. మేడే స్ఫూర్తితో సాధించుకున్న గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం ప్రవేశ పెట్టబడుతుందని పని ప్రదేశాలలో ఉద్యోగ భద్రత, వ్యక్తిగత భద్రతా సౌకరా ్యలు, రక్షణ లేని చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తు ందని విమర్శలు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నాగారపు పాండు, వట్టెపు సైదులు, శీల ం శ్రీను, రైతు సంఘం నాయకులు వీరమల్లు, మురళి, గోవిందు, అరవిందు, సిఐటియు నాయకులు రామకృష్ణ, శ్రీను, తిరుపయ్య, గోపి, సీతయ్య, వీరబాబు, వెంకటేష్, చందు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజూర్‌నగర్ అక్టోబర్ 07 ప్రభాతవార్త పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్ పాఠశాలలో 1993-94 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యారు ్థలు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు చెపి ్పన గురువులను సన్మానించుకొని ఆత్మీయంగా పలుకరించుకొని వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముడుంబై రామకృష్ణమాచార్యులు, కెవిఎన్.మూర్తి, దేవరం రాంరెడ్డి, ఒరుగంటి నర్సయ్య, సావిత్రి, యతిపతిరావు, మంగయ్య,పూర్వ విద్యార్థులు బాణావత్ జగన్‌నాయక్, రామిశెట్టి కోటేశ్వరరావు, నందిపాటి రాము, యల్లావుల చంద్రశేఖర్, శ్రీనివాస్, కిరణ్, రామరాజు, మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 07 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

